క్లుప్తంగా

14న సామాజిక తనిఖీ ప్రజావేదిక

సీతంపేట: మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 14న సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కె.గీతాంజలి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులంతా హాజరు కావాలన్నారు.

వ్యక్తికి గాయాలు



బోల్తా పడిన వ్యాన్

సీతంపేట: మండలంలోని హడ్డుబంగి సమీపంలో వ్యాన్, బైక్ ఢీకొన్న సంఘటనలో గెడ్డగూడకు చెందిన సవర వెంకటేష్ తీవ్రంగా గాయపడ్డాడు. పాలకొండ నుంచి కొత్తూరు వైపు కూరగాయాల లోడ్‌తో వ్యాన్ వెళ్తుండగా ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో రెండు వాహనాలు బోల్తా పడ్డాయి. బైక్‌పై వ్యక్తికి మాత్రమే గాయాలైనట్టు స్థానికులు తెలిపారు. ఈ విషయమై తమకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ ఎ.నీలకంఠరావు తెలిపారు.

టెన్త్‌లో మంచి ఫలితాలు సాధించాలి



టెన్త్ క్లాస్ విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఈఓ శ్రీనివాస్

భామిని: విద్యార్థి దశలో కీలకమైన పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించేలా కృషి చేయాలని ఎంఈఓ ఎ.శ్రీనివాస్ అన్నారు. మండలంలోని బత్తిలి జెడ్పీ హైస్కూల్‌లో టెన్త్ క్లాస్ విద్యార్థులతో శుక్రవారం ఆయన మాట్లాడారు. ఇప్పటి వరకు పూర్తయిన సిలబస్‌పై విద్యార్థులను ప్రశ్నించారు. హెచ్ఎం రాడ వెంకటరమణ, సీఆర్పీ ఎస్.చిన్నబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాలికల ఆశ్రమ పాఠశాలలో వార్షిక తనిఖీ



రికార్డులు పరిశీలిస్తున్న డిప్యూటీ ఈఓ లిల్లీరాణి

సీతంపేట: స్థానిక గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో డిప్యూటీ ఈఓ ఎ.లిల్లీరాణి శుక్రవారం వార్షిక తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల లెసన్ ప్లాన్, టీచింగ్ డైరీలు, విద్యార్థుల చదువులను పరిశీలించారు. పాఠశాల రికార్డులు చూశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.

ఎస్టీ బోగస్ ధ్రువపత్రాలపై విచారణ



బోగస్ ధ్రువపత్రాలపై విచారణ చేస్తున్న పీఓ కల్పనాకుమారి

సీతంపేట: ఎస్టీ బోగస్ ధ్రువపత్రాలకు సంబంధించిన కేసులపై ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కల్పనాకుమారి శుక్రవారం విచారణ చేపట్టారు. ఫిర్యాదుదారులు, కేసులు ఎదుర్కొంటున్న వారిని విచారించారు. వారి వద్ద ఉన్న ఆధారాలను పరిశీలించారు. కులానికి, చదువుకు సంబంధించిన పత్రాలు పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీఓ రోసిరెడ్డి, డీడీ మంగవేణి తదితరులు పాల్గొన్నారు.

14న వాహనాల వేలం

సీతానగరం: సారా కేసుల్లో మండలంలో పట్టుబడిన వాహనాలను ఎస్ఈబీ డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు ఈనెల 14న సీతానగరం ఎస్ఈబీ సర్కిల్ కార్యాలయంలో బహిరంగ వేలం వేయనున్నట్లు సీఐ ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలం పాల్గొనే వారు వారి ఆధార్‌కార్డు తీసుకురావాలని, ఇతర వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

చెల్లెంపేటలో సీసీ రోడ్డు నిర్మాణం

బలిజిపేట: మండలంలోని శివరాంపురం పంచాయతీ పరిధి చెల్లెంపేటలో 30మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టినట్ల శివరాంపురం సర్పంచ్ ఆర్.శ్రీనివాసరావు తెలిపారు. ఎమ్మెల్యే జోగారావు చొరవతో గ్రామంలో సీసీ రోడ్డు నిర్మిస్తున్నామన్నారు. గ్రామస్తులు ఎమ్మెల్యే జోగారావుకు విన్నవించుకోవడంతో వెంటనే నిధులు మంజూరుచేయించి నిర్మాణం చేపట్టాలని ఆదేశించడంతో పనులు చేయిస్తున్నట్టు సర్పంచ్ శ్రీనివాసరావు తెలిపారు.



సీతంపేట: వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా సీతంపేటలో ఇంటింటికి వెళ్ల సంక్షేమ పత్రాన్ని అందజేస్తున్న పాలకొండ ఎమ్మెల్యే కళావతి



కొమరాడ: చినఖేర్జల గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు



జియ్యమ్మవలస: వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ గౌరీశంకరరావు



భామిని: బొడ్డగూడలో ప్రభుత్వ పథకాల వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ మండల పార్టీ నాయకులు, అధికారులు



గుమ్మలక్ష్మీపురంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ దీనమయ్య, జెడ్పీటీసీ రాధిక, పార్టీ శ్రేణులు

పండుగలా 'వై ఏపీ నీడ్స్ జగన్'

ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్దేశించిన సచివాలయాల పరిధిలో పండుగ వాతావరణంలో జరుగుతోంది. ప్రజాప్రతినిధులు, నాయకులు, వైఎస్సార్‌సీపీ పార్టీ శ్రేణులు ఉత్సాహంగా ఇందులో పాల్గొని ప్రజల్లోకి వెళ్తున్నారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి ఎందుకు కావాలో సవివరంగా వివరిస్తున్నారు. ఈ నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్నారు. చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేస్తున్నారు. ఇంటింటికి వెళ్లి ప్రజాభిప్రాయాన్ని తెలిపే సర్వే పత్రాలను అందజేస్తున్నారు. కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. దీంతో కార్యక్రమం ఉత్సాహంగా సాగుతోంది.

– సాక్షి నెట్‌వర్క్



వీరఘట్టంలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేసి ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ విక్రాంత్



పాలకొండ రూరల్: ఇందిరానగర్ కాలనీ సచివాలయం వద్ద సంక్షేమ లబ్ధికి సంబంధించిన బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు



పాలకొండ: కొండాపురం గ్రామంలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న మండల నాయకులు



కురుపాం: కిచ్చాడ గ్రామంలో సంక్షేమ పథకాల డాష్ బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ పద్మావతి, జెడ్పీటీసీ సుజాత, సర్పంచ్ రాజ్యలక్ష్మి

విద్యా శాఖ సిబ్బందికి రూ.2లక్షల అందజేత

పాలకొండ రూరల్: మండల విద్యాశాఖ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఎంఆర్సీ సిబ్బంది, సీఆర్పీలకు ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయలు, ఆయా సంఘాల ప్రతినిధులు రూ.2లక్షలు సేకరించి శుక్రవారం అందజేసారు. విద్యారంగ అభివృద్ధిలో వీరి పాత్ర కీలకమని ఎంఈఓ కృష్ణారావు అన్నారు. గత కొద్ది నెలలుగా వీరు అందిస్తున్న సహకారంతో ఒత్తిడిని అధిగమించడంలో తమకు ఎంతగానో ఉపయోగపడిందన్నారు.

ఈ క్రమంలో వారికి తమ వంతు ప్రోత్సహించేందుకు, దీపావళి కానుకగా ఈ మొత్తం సేకరించటం జరిగిందన్నారు. ప్రోత్సాహకం అందుకున్న ఎంఆర్సీ, సీఆర్పీ సిబ్బంది ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట



చినమేరంగిలోని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి

• ఎమ్మెల్యేలు కళావతి, పుష్పశ్రీవాణి

సీతంపేట: ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తుందని పాలకొండ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి అన్నారు. మండలంలోని ఈతమానుగూడలో శుక్రవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్షలో ఆమె పాల్గొన్నారు. ఆరోగ్య పరీక్షలు జరుగుతున్న తీరు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా పేద ప్రజలకు కార్పొరేట్ వైద్య సేవలు అందుతున్నాయన్నారు. ఇంటి వద్దకే వచ్చి వైద్యం అందిస్తున్నారన్నారు. పరిసర గ్రామాల నుంచి రోగులు తరలి వచ్చి వైద్యసేవలు పొందారు. గ్రామంలో గర్భిణులకు పోషకాహారంపై ఐసీడీఎస్ సిబ్బంది అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కె.గీతాంజలి, సీడీపీఓ రంగలక్ష్మి పాల్గొన్నారు.



ఈతమానుగూడలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్షలో వైద్యసేవలు పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే కళావతి

పేదలకు ఉచిత వైద్యమే లక్ష్యం

జియ్యమ్మవలస: మండలంలోని చినమేరంగి గ్రామంలో శుక్రవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి అపూర్వ స్పందన లభించింది. పేద ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి అన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేదల కోసం, ఆరోగ్య భద్రత కోసం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని, ప్రతి ఒక్కరూ సద్వినియోగ పరచుకోవాలని అన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మన్యం జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్‌రాజు, సర్పంచ్ అల్లు రవణమ్మ, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఆరోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సమన్వయంతో అభివృద్ధి

పాలకొండ రూరల్: జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా సమకూరే నిధులను సమన్వంతో సద్వినియోగపర్చుకుని గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని ఓని సర్పంచ్ కనపాక రవణమ్మ అన్నారు. గ్రామ సచివాలయంలో ఉపాధి వేతనదారులతో కలసి శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఏడాది ఉపాధి పథకం ద్వారా గ్రామంలో చేపట్టిన పనులను ఈసీ పద్మ వివరించారు. రానున్న ఏడాదిలో ప్రజావసరాలు, శతశాతం వేతనదారులకు పనులు, దీర్ఘకాల సమస్యల పరిష్కారం, నీటి వనరులు అభివృద్ధి తదితర పనులపై చర్చించారు. నెలలో ఏఏ పనులు చేపట్టాలో నిర్ణయించారు.

టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిక

వీరఘట్టం: మండలంలోని బిటివాడ గ్రామానికి చెందిన పలువురు టీడీపీ నాయకులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో శుక్రవారం చేరారు. వీరఘట్టం వచ్చిన ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ సమక్షంలో మాజీ విద్యా కమిటీ చైర్మన్ గుత్తావల్లి ఆనందరావు, ఆర్ఎంపీ వైద్యుడు గుత్తావల్లి ఆనందరావు, ధర్మవరపు అప్పలస్వామి, గుత్తావల్లి కోటీశ్వరరావు కుటుంబాలకు చెందిన 20 మంది వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరందరికీ ఎమ్మెల్సీ విక్రాంత్ కండువాలు వేసి వైఎస్సార్‌సీపీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ దమలపాటి వెంకటరమణ నాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రి లీలాప్రసాదరావు, మండల పరిషత్ కో–ఆప్షన్ సభ్యుడు వైశ్యరాజు గోవిందరాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు కెంగువ ఆంజనేయులు, బోగి మణి, దొలూరు సత్యారావు తదితరులు పాల్గొన్నారు.



టీడీపీ వర్గీయులకు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్న ఎమ్మెల్సీ విక్రాంత్

విజ్ఞానం పెంపొందించడమే జేవీవీ ధ్యేయం

వీరఘట్టం: విద్యార్థుల్లో విజ్ఞాన సముపార్జనే జన విజ్ఞాన వేదిక ధ్యేయమని వేదిక జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు కొండపల్లి గౌరినాయుడు, సార్థి మహేశ్వరరావు అన్నారు. ప్రపంచ సైన్స్ దినోత్సవం సందర్భంగా పార్వతీపురం మన్యం జిల్లా వ్యాప్తంగా చెకుముకి టాలెంట్ టెస్టు శుక్రవారం నిర్వహించారు జిల్లా వ్యాప్తంగా 122 పాఠశాలల్లో ఎనిమిది వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాల స్థాయిలో విజేతలైన ముగ్గురు విద్యార్థులతో కలిపి ఈ నెల 30 మండల స్థాయి చెకుముకి పరీక్ష నిర్వహించనున్నట్టు తెలిపారు.



తెట్టంగిలో చెకుముకి టాలెంట్ పరీక్ష రాస్తున్న విద్యార్థులు

15న ప్రజారక్షణ భేరి

పాలకొండ రూరల్: అసమానతలు లేని అభివృద్ధి ధ్యేయంగా సీపీఎం నేతృత్వంలో ఈ నెల 15న చేపట్టిదలచిన ప్రజారక్షణ భేరీ విజయవంతం చేయాలని ఆ సంఘ నాయకుడు కాద రాము అన్నారు. శుక్రవారం తమ సహచరులతో కలసి రక్షణ భేరికి సంబంధించిన కరపత్రాలను ప్రజలకు అందజేసారు. విజయవాడలో జరగనున్న బహిరంగ సభకు అన్ని వర్గాల ప్రజలు హాజరు కావాలన్నారు.

16న ఉద్యాన క్షేత్ర ఫల సాయం వేలం పాట

సీతంపేట: సీతంపేట, పనుకువలసలలో ఉన్న ఉద్యానవన క్షేత్రంలో అటవీ ఫలసాయాలు వేలం పాట ఈ నెల 16న నిర్వహించనున్నట్టు ఐటీడీఏ పీఓ కల్పనాకుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మామిడి, జీడి, జామ, కొబ్బరి, సపోటా చెట్ల ఫల సాయాలు వేలం వేయనున్నామన్నారు. రూ.25వేలు ధరావత్తు చెల్లించి బహిరంగ వేలంలో పాల్గొనవచ్చని తెలిపారు. వివరాలకు 9392917685 నంబరుకు ఫోన్ చేయాలని సూచించారు.

రచ్చబండ ప్రారంభం



రచ్చబండను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కళావతి

సీతంపేట: మండలంలోని కొత్తగూడలో దాదాపు రూ.3లక్షలతో నిర్మించిన రచ్చబండను ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి శుక్రవారం ప్రారంభించారు. చిన్నచిన్న సమావేశాలకు దీన్ని ఉపయోగించుకోవాలని గ్రామస్తులకు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు సవర సుశీల, తిరుపతిరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన కాలనీ వాసులు

జియ్యమ్మవలస: మండల కేంద్రంలో జగనన్న కాలనీ కింద కొందరికి పట్టాలు ఇచ్చారని, అందులో కొంత స్థలం కాలనీ అవసరం నిమిత్తం గుడి, పాఠశాల తదితర వాటి నిర్మాణం కోసం ఉంచారని వాటిలో సీపీఎం నాయకులు జెండాలు పెడుతున్నారని పట్టాలు అందుకున్న వారు తహసీల్దార్‌కు శుక్రవారం ఫిర్యాదు చేసారు. దీనిపై తహసీల్దార్ సీతారామయ్య స్పందిస్తూ దీపావళి అనంతరం దర్యాప్తు జరిపి తగు చర్యలు తీసుకుంటామని ఫిర్యాదుదారులకు తెలిపారు.

త్వరితగతిన ఆర్‌బీకే పనులు



ఆర్‌బీకే పనులు పరిశీలిస్తున్న ఎంపీడీఓ గీతాంజలి

సీతంపేట: ఆర్‌బీకే నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీఓ కె.గీతాంజలి తెలిపారు. మండలంలోని గొయిది గ్రామ సచివాలయాన్ని శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పనులు పరిశీలించి నాణ్యతతో పని చేయాలన్నారు. అనంతరం ఎన్ఆర్ఈజీఎస్ సోషల్ ఆడిట్ గ్రామసభలో పాల్గొన్నారు. ఏఏ పనులు చేశారు, వేతనదారులకు వేతనాలు సరిగా అందాయా.. లేదా.. తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు.

వర్షాభావంతో అన్నదాతకు కష్టం

భామిని: తీవ్ర వర్షాభావంతో మండలంలో వరి పంటకు తీవ్ర నష్టం జరిగిందని మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించి అన్నదాతను ఆదుకోవాలని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు తోట సింహాచలం వ్యవసాయ సలహా కమిటీ సమావేశంలో కోరారు. ఏఓ కిమిడి మన్మథరావు ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన ఈ విషయం ప్రస్తావించారు. మండలంలో వందలాది ఎకరాల్లో ఖరీఫ్ వరి, పత్తి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. భామిని మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని కోరారు. కొత్తకోట చంద్రశేఖర్, కొర్ల రామారావు, పోతల మజ్జి, బొమ్మాలి సంజీవ్, పతల వరప్రసాద్ పాల్గొన్నారు.



వినతి పత్రం అందజేస్తున్న వైఎస్సాఆర్ సీపీ నాయకులు

డిగ్రీ కళాశాలలో మాక్ అసెంబ్లీ



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాక్ అసెంబ్లీ నిర్వహిస్తున్న విద్యార్థులు

గుమ్మలక్ష్మీపురం: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ టి.శ్రీవరం ఆధ్వర్యంలో విద్యార్థులు మాక్ అసెంబ్లీ శుక్రవారం నిర్వహించారు. సీఎంగా టి.వినయ్, ప్రతిపక్ష నేతగా కె.అనీల్ ఏర్పడగా స్పీకర్‌గా వ్యవహరించిన ఎం.త్రినాథ అనే విద్యార్థి సభా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికార, ప్రతిపక్షాల మధ్య వాదనలు, ప్రతివాదనలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు మాక్ అసెంబ్లీని నిర్వహించామన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు డి.శ్రీలక్ష్మి, శ్రీవాణి, కె.గణేష్ తదితరులున్నారు.

పక్కాగా 'భోజనం' మెనూ

భామిని: భామిని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను ఎంపీడీఓ జె.ఉమామహేశ్వరి శుక్రవారం సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న మెనూ పరిశీలించారు. ఉదయం అల్పాహారంలో గుడ్డు పెట్టలేదని విద్యార్థులు చెప్పారు. గురుకులంలో సిద్ధం చేసిన మధ్యాహ్న భోజనాన్ని ప్రిన్సిపాల్ విజయనిర్మలతో కలిసి ఎంపీడీఓ ఉమామహేశ్వరి పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు, మెనూ సక్రమంగా, రుచి కరంగా ఉండాలని సూచించారు. సీఆర్పీ టింగ ప్రసాద్, సిబ్బంది ఉన్నారు.



గురుకులంలో భోజనం పరిశీలిస్తున్న ఎంపీడీఓ

మందుగుండు అక్రమ నిల్వలపై చర్యలు

పాలకొండ:

అనుమతులు లేకుండా మందుగుండు సామగ్రి విక్రయించినా.. రవాణా చేసినా.. అమ్మకాలు జరిపినా చర్యలు తీసుకుంటామని డీఎస్పీ కృష్ణారావు హెచ్చరించారు. పాలకొండలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. దీపావళి నేపథ్యంలో పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రధానంగా జనావాసాల మధ్య మందుగుండు సామగ్రి ఉంచినట్టు తెలిస్తే ప్రజలు వెంటనే సమాచారం అందించాలని కోరారు. మందుగుండు అమ్మకాలు చేపట్టిన వారు నిబంధనలు పాటించాలని తెలిపారు. ఆయనతో పాటు సీఐ మురళీధర్, ఎస్ఐ శివప్రసాద్ ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ కృష్ణారావు

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
పాలకొండ / కురుపాం
9951602844, 9010204441
Office mail : vzmadvt@gmail.com